www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 17 అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక :50 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 13 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు

సెప్టెంబరులో మన దేశ ఎగుమతులు 6.74% వృద్ధితో 36.38 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు ఏడాది క్రితం 58.74 బి.డాలర్ల నుంచి 16.6% పెరిగి 68.53 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫలితంగా వాణిజ్యలోటు 32.15 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది 13 నెలల గరిష్ఠస్థాయి. పసిడి, వెండి, ఎరువుల బిల్లు భారం పెరగడం ఇందుకు కారణమని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఏప్రిల్-సెప్టెంబరు నెలల్లో మొత్తం ఎగుమతులు 3.02% పెరిగి 220.12 బి.డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 4.53% అధికమై 375.11 బి.డాలర్లకు చేరాయి.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల

# నిబంధన ఎత్తివేత

### క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం

- 5,566 కి.మీ ఆర్అండ్‌బీ రోడ్లను రూ.10,547 కోట్లతో హామ్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని నిర్ణయం
- మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- కృష్ణా- వికారాబాద్ రైలుమార్గం కోసం భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయం భరించేందుకు కేబినెట్ తీర్మానం
- భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్‌యార్డ్‌కు భూ కేటాయింపు
- ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి రక్షణశాఖ భూములకు ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయం




హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో పోటీకి ఇద్దరు కంటే ఎక్కువ సంతానమున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేసింది. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. గురువారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ప్రారంభమైన సమావేశం.. నాలుగు గంటలకుపైగా కొనసాగింది. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి రెవెన్యూ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. "ప్రస్తుతం ఇద్దరికి మించి పిల్లలున్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధన ఉంది. దీనిని మంత్రి వాకిటి శ్రీహరి మంత్రివర్గ భేటీలో ప్రస్తావించారు. ఈ అంశంపై మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ పిల్లల నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పైగా పలు వర్గాల నుంచి సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు వచ్చాయి. - మిగతా3లో



## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- మరో 140 మంది లొంగు'బాట'
- నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం
- బైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి
- ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు.




## లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు

- పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం.
- బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి
- అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.


## నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

- రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారు
- భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నాం
- నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలి



## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

- గుజరాత్ మంత్రులంతా రాజీనామా..
- శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది





## వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

- వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయి
- సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారు
- మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే.

## తెలంగాణ ప్రభుత్వానికి

# బిగ్ షాక్

- జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరణ
- తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చు
- ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోం
- మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలి
- కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చు
- హైకోర్టులో విచారణ యధాతథంగా కొనసాగుతుంది




ఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరించింది. గురువారం వాడి వేడి వాదనల అనంతరం.. తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చని, ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోమని చెబుతూ ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలే చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేసింది. అయితే తెలంగాణ హైకోర్టు ఆ జీవోపై స్టే విధిస్తూ.. విచారణ ఆరు వారాలకు వాయిదా వేసింది. ఈలోపు రిజర్వేషన్ల పరిమితి మీరకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని - మిగతా3లో

## బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు
- తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం
- బంద్ విజయవంతం కావాలి
- అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు.



## మీడియా ముందుకు వెళ్లకండి..

# కూర్చుని మాట్లాడుకుందాం

- కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!
- ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి మీనాక్షి నటరాజన్ సూచన
- సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ బెదిరించినట్లు ఆరోపణలు



హైదరాబాద్

"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించి నట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారు. కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాల ను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో - మిగతా3లో

# బెస్ట్ అవలేబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళనే






**సామాన్యుడి అస్త్రం జనగామ :** విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకోము ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి దాసగాని సుమ కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మెర సురేష్ నాయక్ డిమాండ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవలేబుల్ స్కీం కింద పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసారు అనంతరం కలెక్టర్ కార్యాలయం లో ఏవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శే ఖర్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 180 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం బకాయి డబ్బులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థుల తల్లిదండ్రులతో కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని సందర్భంగా హెచ్చరించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన పాఠశాలల యాజమాన్యాల నిర్వహణ ఖర్చులు పెరిగి ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు చదువుకొనే బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా నాణ్యమైన చదువులు అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దూరం చేయొద్దని నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయకుంటే ప్రజాపాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థి లోకం సామాజిక సంఘాలు తల్లిదండ్రుల నుండి ప్రత్యక్ష ఆందోళన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మి శెట్టి ఆర్య జిల్లా కమి టీ సభ్యుడు జగన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు తూటీ దేవదానం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఎండి హాతీయ సుల్తానా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యాత్మక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లో నీ పహేల్గంలో బతుకమ్మ ఆడిన బాలాజీ టూర్ గ్రూప్ మహిళలను మరియు వారి కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించారు





**సామాన్యుడి అస్త్రం జనగామ :** సమస్యాత్మక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లో నీ పహేల్గంలో బతుకమ్మ ఆడిన బాలాజీ టూర్ గ్రూప్ మహిళలను మరియు వారి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించారు . అనంతరం వారికి తెలంగాణ రుచులతో కూడిన వంటకాలను సిద్ధం చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పహేల్గాం వెళ్లాలంటేనే భయపడే ప్రస్తుత పరిస్థితులలో ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా వెళ్లి, అక్కడ బస చేసి, అక్కడ స్థానిక పూలను సేకరించి బతుకమ్మ పేర్చి సద్దుల బతుకమ్మ ఆడటం అనేది చాలా గొప్ప విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నుండి బుర్ర రమేష్ లలిత, శివగారి కిరణ్ కుమార్ రజిని, జంగిటి గుణవర్ధన్ పద్మ, మరియాల రమేష్ మంజుల, పాశికంటి యాదగిరి సుజాత,భోంపల్లి సంతోష్ సుజాత, బుక్క ప్రవీణ్ రుక్మిణి, బిట్ల మల్లేశం జయశ్రీ, విజయ్ ఉమాదేవి, అజ్మీర బీమా సరిత , గైని శంకర్ ఉపేంద్ర, దేశబోయిన రామన్న గీతాంజలి, పసునూరి సోమరాజు మంజుల,పొట్టబతిని భాస్కర్ శైలజ,కొండ శ్రీనివాస్ శ్రీదేవి,అంకం రవీందర్ లక్ష్మీ, చాడ రవి వనజ, నాగభూషణం మమత ,యాకయ్య సుజాత, దోసపాటి శ్రీనివాస్ శ్రీలక్ష్మి, ఉప్పుగల్లా శ్రీనివాస్ విజయలక్ష్మి, రాగి సురేష్ కవిత దంపతులు పాల్గొన్నారు

# జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్‌కు ఘన వీడ్కోలు

**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి :**అంకితభావంతో విధులు నిర్వహించి మెరుగైన పాలన అందించారు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాడేరు, అక్టోబర్ 16: ?అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్‌కు హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆయన సేవలను కొనియాడింది. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్‌గా ఒక సంవత్సరం, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా ఏడు నెలలు రెండు పదవులను ఒకేసారి నిర్వహించిన డాక్టర్ అభిషేక్ గౌడ్ అనుభవం భవిష్యత్తులో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం, కోటవురట్ల మండలంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన 89 మంది పిల్లల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి ఆయన అహోరాత్రులు అంకితభావంతో యుద్ధ ప్రాతిపదికన కృషి చేశారని గుర్తు చేశారు. ఇటువంటి సమర్థవంతమైన అధికారులను జిల్లాకు కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పర్యటనలు, ఆరుకు చలి వత్సవం, 108 సూర్య నమస్కారాలు వంటి పెద్ద కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ సహకారంతో విజయవంతం చేయగలిగామని అన్నారు. జిల్లాకు తలమానికమైన కాఫీ పంటకు బెర్రీ



బోరర్ అనే తెగులు సోకినప్పుడు నష్ట నివారణ చర్యలు చేపట్టడానికి విశేష కృషి చేశారని కొనియాడారు. మంచి అభ్యాసకుడు, సమర్థవంతమైన పనితీరు గల వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఐటీడీఏ పీవో తిరుమణి పూజ మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్ ఏదైనా ఒక విషయంపై పూర్తిస్థాయిలో అవగాహన తెలుసుకునే వరకు వదిలిపెట్టే వారు కాదని, ఆయన గొప్ప మార్గదర్శకత్వం మరియు అపారమైన సహాయం అందించారని కొనియాడారు. అసిస్టెంట్ కలెక్టర్ కే. సాహిత్ మాట్లాడుతూ, శిక్షణ తర్వాత ఏఎస్ఆర్ జిల్లాకు పోస్టింగ్ వచ్చినప్పుడు టెన్షన్ పడ్డానని, కానీ సీనియార్టీతో సంబంధం లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో జాయింట్ కలెక్టర్ వారితో పనిచేయడం ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా



యంత్రాంగంతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆకాంక్ష జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేయడం వల్ల చాలా నేర్చుకున్నానని అన్నారు. పాలనాపరంగా సహాయ సహకారాలు అందించిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి.వి. సందీప్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ కే. సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలతతో పాటు పలువురు జిల్లా అధికారులు జాయింట్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, పాడేరు ఐటీడీఏ సిబ్బంది మరియు పలు మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తపేట నియోజకవర్గ బీజేపీ నేతలు.

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** రావులపాలెం. బీజేపీ ఎమ్మెల్సీ సోమును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు. భారతీయ జనతా పార్టీ కోసం నిరంతరం శ్రమించే కమలనాధుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జాతీయ కార్యవర్గసభ్యులు శాసనమండలి సభ్యులు సోము వీర్రాజును కలిసిన కొత్తపేట నియోజకవర్గం బీజేపీ నేతలు బుధవారం నాడు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని ఆఫీస్ లో వీర్రాజును కొత్తపేట నియోజకవర్గంకు చెందిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి.కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు.జిల్లా సీనియర్ నాయకులు ఉమ్మడి



తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి గోనెమడతల కనకరాజు. శ్రీకాకోలాపు పవన్. పలువురు నాయకులు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి సోముకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన నలభై సంవత్సరాలుపైగా రాజకీయాల్లో సామాన్య కార్యకర్తగా పార్టీ బలోపేతం కోసం అనునిత్యం పాటుపడిన నాయకుడన్నారు దేశ సేవలో ముందుకు సాగుతున్న వీర్రాజు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆకాంక్షించారు

## జనగామ జిల్లా తరిగొప్పులు మరియు నర్మెట్ట మండలాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు

కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా తరిగొప్పులు మరియు నర్మెట్ట మండలాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నగరం గ్రామంలో, అలాగే నర్మెట్ట మండలంలోని హనుమంతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయం చేసుకునేలా ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేయాలి అని సూచించారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కోనేరులో పడి మహిళ ఆత్మహత్య



**సామాన్యుడి అస్త్రంగుంటూరు:** ఘటన స్థలాన్ని చేరుకున్న వివరాలు సేకరించిన పోలీసులు.. మహిళా మృతదేహాన్ని మంగళగిరి ఫైర్ సిబ్బంది వెలికి తీశారు. ఫైర్ సిబ్బంది ధర్మారావు సాహసంతో కో నీటిలోకి దిగి మహిళా మృతదేహాన్ని బయటకు తీశారు.కోనేటి చుట్టూ ఫెన్సింగ్ ఉంటే బాగుంటుంది ఇలాంటి సంఘటన జరగకుండా ఉంటాయి కొంతమేరకు ఫెన్సింగ్ ఉన్న దక్షిణం వైపు ఫెన్సింగ్ లేపోవటం వల్ల ఈలాంటి సంఘటన జరుగుతున్నాయని స్థానికంగా ఉండేవారు తెలియజేస్తున్నారు

## ప్రస్తుతం రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతుంది

కల్తీ మద్యం వ్యాపారం ద్వారా మహిళల యొక్క తాళిబొట్లు తెంచే కార్యక్రమం చేస్తున్న చంద్రబాబు

మహిళల మాంగళ్యాలతో ఆటలాడుకుంటే కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుంది

కొత్తపేట నియోజకవర్గం బెల్ట్ షాపుల్లో అమ్మే బాటిల్ పై వీళ్ళ అవినీతి గుర్రంలా పరిగెత్తాలని గుర్రపు బొమ్మ వేసి అమ్ముతున్నారు

190 రూపాయలకు దొరికే మద్యం బండారు వారి బెల్ట్ షాప్ లో 230 రూపాయలు

కొత్తపేట నియోజకవర్గంలో యూరియా దొరకదు గానీ బండారు వారి బెల్ట్ షాప్ లో మద్యం మాత్రం కచ్చితంగా దొరుకుతుంది

లై డిటెక్టర్ టెస్ట్ కి జోగి రమేష్ సిద్ధం చంద్రబాబు,లోకేష్ మీరు సిద్ధమా

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిలి




**సామాన్యుడు అస్త్రం కోనసీమ :** రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, అలాగే రాష్ట్ర కార్యదర్శులు కర్రీ పాపారాయుడు, చింతలపాటి శ్రీనివాస రాజు, పాటి శివ కుమార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతుందని ఆ కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాలు పోతున్నాయని అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మహిళల మాంగల్యాలతో చంద్రబాబు నాయుడు ఆడుకుంటున్నారని ఆయన అన్నారు. అలాగే కొత్తపేట నియోజకవర్గంలో బయట గవర్నమెంట్ షాపులో 190 రూపాయలకు దొరికే మద్యం బండారు వారి బెల్ట్ షాప్ లో 230 రూపాయల అమ్ముతున్నారని మా నియోజకవర్గంలో యూరియా దొరకదు గానీ కల్తీ మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 420 మాటలకు 42శాతం రిజర్వేషన్లు ఢమాల్

బీసీ లను నమ్మించి మోసం చేసిన పాలన




**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** 4% ఉన్న అగ్రవర్గాలకు 10% రిజర్వేషన్లు, 56%ఉన్న బీసీ లకు 42%రిజర్వేషన్లు ఇవ్వడానికి మనసొప్పని అగ్రవర్ణ పాలకులు మనం వాళ్లనుండి అడుక్కోవడం కాదు మన హక్కు మనకి కావాలని అడుగుదాం అని బీసీ సేన నాయకురాలు జయ తెలిపారు. మనం ఎంతో మనకు అంత అనే నినాదంతో అందరం కలిస్తే మనకు వాళ్ళు వీళ్ళు ఇచ్చే అవసరం లేదనీ మన హక్కు మనమే మనమే నెరవేర్చుకుందాము అని తెలిపారు. కాంస్టిట్యూషన్ ప్రకారం ఈ బిల్లును పార్లమెంట్లో ఆమోదించరు.అని తెలిసి కూడా మనలను బీసీ లను నమ్మించింది ఈ అగ్రవర్గాల పాలకులు. ఇలాంటి నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికలో బీసీ లు అందరం కలసి తగిన బుద్ధి చెబుధాం అని పేర్కొన్నారు..

# పాడేరు పీసా కమిటీ నిద్రమైకంలో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ గిరిజనేతరుల అక్రమ రాజ్యంఅధికారుల నిర్లక్ష్యం,

**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి :** కుమ్మక్కుతో చట్ట పరిరక్షణ ప్రశ్నార్థకం అల్లూరి సీతారామరాజు జిల్లా గుండె భాగమైన పాడేరు పట్టణంలో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమ నిర్మాణాలు నిర్బంధంలేకుండా సాగుతుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గిరిజనేతరులు బినామీ గిరిజనుల పేర్లతో భవనాలు, వాణిజ్య సముదాయాలు నిర్మించుకుంటూ పాడేరు పట్టణం మధ్యలోనే గిరిజన భూములను ఆక్రమిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన పీసా కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ "నాకు సంబంధం లేదు" అనే ధోరణితో వ్యవహరిస్తుండటంపై ప్రజల్లో ఆగ్రహం ఉధృతంగా వ్యక్తమవుతోంది. అంబేద్కర్ సెంటర్ వద్ద బినామీ నిర్మాణం అధికారుల కళ్ళముందే అక్రమాలు పాడేరు అంబేద్కర్ సెంటర్ సమీపంలో గిరిజనుడి పేరిట ఒక గిరిజనేతర వ్యాపారి బహిరంగంగా దుకాణ సముదాయం నిర్మాణం చేపట్టాడు. ఇది 1/70 చట్టానికి విరుద్ధమని స్థానికులు అనేకసార్లు ఫిర్యాదు చేసినా, అధికారుల నిర్లక్ష్యం వలన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రెవెన్యూ అధికారులు "పంచాయతీ చూసుకోవాలి" అంటుండగా, పంచాయతీ సిబ్బంది "ఇది రెవెన్యూ పరిధిలోకి వస్తుంది" అంటూ బాధ్యతను తిప్పికొడుతున్నారు. ఈ పరస్పర ఆరోపణలు, బాధ్యతా రహిత ధోరణి మధ్యలో, గిరిజనేతరుడు నిర్భయంగా అంతస్తు మీద అంతస్తు నిర్మాణం పూర్తి చేస్తూ అధికారులను ఎగతాళి చేస్తున్నాడు. పూర్వ సబ్ కలెక్టర్ జోక్యం తిరిగి చెలరేగిన అక్రమాలు గతంలో ఇదే భవన నిర్మాణాన్ని అప్పటి సబ్ కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ నిలిపివేయాలని ఆదేశించి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. అయితే ఆ అధికారి బదిలీ అయ్యాక పరిస్థితి మళ్లీ భిన్నంగా మారింది. ఆ బినామీ వ్యాపారి నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించి భవనాన్ని పూర్తి చేశాడు. తాజాగా అదే స్థలంలో రెండవ దఫా దుకాణ సముదాయం నిర్మాణం మొదలుపెట్టినప్పటికీ అధికారులు ఏమీ పట్టించుకోకుండా, "చూసి చూడనట్లే" వ్యవహరిస్తున్నారు. ఇక ఈ నిర్లక్ష్యాన్ని చూసి ప్రజలు "అధికారులు అమ్ముడైపోయారా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. పీసా కమిటీ 'నిద్రమైకం' ప్రజల్లో ఆగ్రహం గిరిజన భూముల పరిరక్షణకు పీసా చట్టం, 1/70 చట్టం ముఖ్యమైన ఆయుధాలు. కానీ పాడేరు పీసా కమిటీ మాత్రం వీటిపై చైతన్యం కోల్పోయినట్లుంది. గిరిజనేతరులతో కుమ్మక్కై, బినామీ లావాదేవీలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాడేరు లాంటి జిల్లా కేంద్రంలోనే ఈ రకమైన చట్ట విరుద్ధ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు, లోతట్టు గిరిజన గ్రామాల్లో పరిస్థితి ఏ స్థాయిలో ఉందో ఊహించు కోవచ్చని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గిరిజన సంఘాల ఆవేదన "ఇది భూదాహనం!"గిరిజన సంఘ నేతలు, మేధావులు ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "1/70 చట్టం గిరిజన సమాజానికి రక్షణ కవచం. కానీ అధికారుల నిర్లక్ష్యం, పీసా కమిటీ మౌనం వలన చట్టం అమలు లేవెలేనట్లయింది. ఇది గిరిజన భూములపై మానవ దాహనం లాంటిదే" అని వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని, బినామీ పేర్లతో భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి ప్రజలు, గిరిజన సంఘాలు కలిసి ప్రభుత్వాన్ని కోరుతూ, పాడేరు



పట్టణంలో జరుగుతున్న చట్ట ఉల్లంఘనలపై ప్రత్యేక విచారణాధికారి నియమించాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి బాధ్యులైన అధికారులపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోకపోతే, చట్టం విలువ కోల్పోతుంది. 1/70 చట్టం రక్షణ లేకపోతే గిరిజన సమాజం బలహీనమవుతుంది" అని వారు హెచ్చరిస్తున్నారు. "పాడేరు పీసా కమిటీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమగ్రంగా పరిశీలించి ఈ అక్రమ నిర్మాణం నిలిపివేయాలి. లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవు. గిరిజన హక్కులు అమ్ముడవ్వడం ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు" అని గిరిజన మేధావులు హెచ్చరించారు. పాడేరు పీసా కమిటీ నిద్రలో, 1/70 చట్టం కాగితంపై మాత్రమే మిగిలిపోయింది. గిరిజన భూముల్లో గిరిజనేతరుల రాజ్యం బహిరంగంగా విస్తరిస్తోంది. అధికారులు, పీసా కమిటీ మౌనాన్ని విరచి చట్ట పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనకు నల్లజెండా నిరసన

**హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేకంగా ఆదివాసీ గళం ఘోష**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** "జీఓలు రద్దు చేయకుంటే ఉద్యమం ఆగదు" పోరాట కమిటీ హెచ్చరిక హుకుంపేట మండలం మజ్జివల్సా, తుంబవలస గ్రామాల్లో ఆదివాసీలు నల్లజెండాలు ప్రదర్శిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను నిరసించారు. ఈ నిరసనను గిరిజన సంఘం పోరాట కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి టి. కృష్ణరావు, కన్వీనర్ కృష్ణం రాజు నాయకత్వంలో నిర్వహించారు. గ్రామాల వ్యాప్తంగా యువకులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు పాల్గొని "హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలి", "జీఓలు వెనక్కి తీసుకోండి" అంటూ నినాదాలు చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గిరిజనుల ఉద్యమం తీవ్రతరం పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ, "హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో ప్రభుత్వం గిరిజన భూములు, అడవులు, నీటి వనరులను దోచుకుంటోంది. ఈ ప్రాజెక్టు మాకు జీవనాధారం అయిన భూములను ముంచేత్తనుంది. కేంద్ర పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలి. 51, 13, 2 జీఓలను రద్దు చేయకుంటే ఈ పోరాటం ఆగదు," అని హెచ్చరించారు. వారు ఇంకా పేర్కొంటూ "గిరిజన వ్యవహారాల మంత్రి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గార్లు తాత్కాలికంగా ప్రాజెక్టు నిలిపివేస్తున్నామని చెప్పడం మాకు నమ్మకం కలిగించలేదు. అది ప్రజలను మోసం చేయడానికి చేసిన రాజకీయ నాటకం మాత్రమే. జీఓలను శాశ్వతంగా రద్దు చేసే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది," అన్నారు. శాంతియుత పోరాటం అధికారుల వైఖరిపై ఆందోళన గిరిజన సంఘం నాయకులు స్పష్టం చేశారు"మా పోరాటం పూర్తిగా శాంతియుతమైనది. అయితే, అధికారులు మరియు పోలీసులు అశాంతిని సృష్టించే ప్రయత్నాలు చేస్తే బాధ్యత వారిపైనే ఉంటుంది. గిరిజనులపై అణచివేతకు దిగితే మరింత పెద్ద ఉద్యమం తప్పదని ప్రభుత్వం తెలుసుకోవాలి," అని పేర్కొన్నారు. పోరాట కమిటీ రేపు జరగబోయే "చలో కలక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన ప్రజలకు పిలుపునిచ్చింది. ప్రభావిత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రాజెక్టు వ్యతిరేక పోరాటం వెనుక గిరిజనుల వేదన మజ్జివల్సా గ్రామానికి చెందిన వృద్ధ ఆదివాసీ రైతు మాట్లాడుతూ "మన భూములు, మన అడవులు మనకే కాదు, మన భవిష్యత్తు తరాలకు కూడా జీవనాధారం. ఈ ప్రాజెక్టు వస్తే మా పిల్లలకు జీవనోపాధి ఉండదు. ప్రభుత్వం నిజంగా మాకు మేలు చేయాలనుకుంటే, జీఓలను రద్దు చేయాలి," అని కన్నీటి గళంతో అన్నారు.మరో మహిళా కార్యకర్త అన్నారు "మాకు విద్య, వైద్యం, తాగునీరు ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు మా భూములపై ప్రాజెక్టులు వేస్తోంది. ఇది అభివృద్ధి కాదు, మాకు నాశనం," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోరాట కమిటీ పిలుపు "చలో కలక్టరేట్" విజయవంతం చేయండి హుకుంపేట, పాడేరు, గుమ్మలక్ష్మీపురం, ముంతనూరు వంటి ప్రాంతాల ఆదివాసీలు "చలో కలక్టరేట్" కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేయాలని పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సురేష్ కుమార్, కృష్ణం రాజు, ఎంపీటీసీ హరిబాబు, పోరాట కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుమ్మరిపుట్‌లో ప్రభుత్వ భూమి కజ్జ అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

**రాత్రికి రాత్రే హెచ్చరిక బోర్డు తొలగింపు**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి :** మళ్లీ నిర్మాణానికి సిద్ధం చేసిన స్థలంలి అధికారులు మౌనంగా ఉండటమే అనుమానాలకు తావు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల పరిధిలోని కుమ్మరిపుట్ గ్రామంలో ప్రభుత్వ భూమిపై కజ్జ కొనసాగుతూనే ఉంది. రోజురోజుకూ 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు బినామీ పేర్లతో అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నప్పటికీ, సంబంధిత శాఖలు మాత్రం మౌనంగా చూస్తూ ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో రెవెన్యూ అధికారులు ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదని నిర్ధారించి, "ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే, ఆ బోర్డులు ఇప్పుడు రాత్రికి రాత్రే అదృశ్యమయ్యాయి. తదుపరి రోజే అక్కడ కొలతలు వేసి, నిర్మాణానికి స్థలం సిద్ధం చేయడం ప్రారంభించారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలోనే ఈ అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నా, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ఈ వ్యవహారంలో కొంతమంది అధికారుల కుమ్మక్కు స్పష్టంగా కనిపిస్తున్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇక, ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిపినా స్పందన రాకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు ఇలా క్రమంగా ఆక్రమించబడుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రశ్న ఇప్పుడు ఒకటే "ప్రభుత్వ భూమిని రక్షించాల్సినవారే మౌనంగా ఉంటే, ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?"ఇప్పటికైనా జిల్లా పరిపాలన కదిలి, కుమ్మరిపుట్‌లో జరుగుతున్న ఈ అక్రమ ఆక్రమణలను అడ్డుకుని, బాధ్యులపై చర్యలు తీసుకుంటుందా లేదా అన్నది చూడాలి.

## పనిలో పదోన్నతికి తగ్గ ప్రతిభను చూపాలి

**ఎస్ఓ టు జిఎం బి.శ్రీనివాస చారి**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ఏరియా -2 టేప్ వర్క్ షాప్ నందు గురువారం నాడు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తు, తగిన అర్హత గల 'బి' గ్రేడ్ ఈ.పి ఫిట్టర్ కం మెకానిక్ అంతర్గత 'ఏ' గ్రేడ్ ఈ.పి. సీనియర్ మెకానిక్ అలాగే తగిన అర్హత గల 'బి' గ్రేడ్ ఈ.పి. సీనియర్ ఎలక్ట్రిషియన్ అంతర్గత "ఏ' గ్రేడ్ ఈపి సీనియర్ ఎలక్ట్రిషియన్ పదోన్నతుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఏ ఉద్యోగి కైనా పదోన్నతి కర్తవ్య నిర్వహణ బాధ్యతను మరింత పెంచుతుందని తద్వారా వ్యక్తిగతంగా తను వృత్తిపరంగా సంస్థ పురోగతికి పాటు పడాలని ఏరియా ఎస్ఓ టు జిఎం బి.శ్రీనివాస చారి అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓ టు జిఎం బి.శ్రీనివాస దారి ముఖ్య అత్యధిక పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు సత్తుపల్లి కొత్తగూడెం ఇల్లెందు ఏరియాలలో పనిచేస్తున్న ఏడుగురు (7) ఈపి ఫిట్టర్లకు మరియు అయిదుగురు (5) ఈపి ఎలక్ట్రిషియన్లకు ఈనాటి ఇంటర్వ్యూలకు హాజరయ్యారని మౌఖిక మరియు ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించామని తెలియజేశారు. ఏరియా ఎస్ఓ టు జిఎం బి.శ్రీనివాస చారి పర్యవేక్షణలో మొత్తం ఈ టెస్ట్ కు 18 మంది హాజరు అయ్యారు. కంపెనీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించబడిన ఈ టెస్ట్ లో అభ్యర్థుల ప్రతిభాపాటవాల ప్రాదిపదికన మెరిట్ లో వచ్చిన అభ్యర్ధులను కార్పొరేట్ స్థాయిలో ఎంపిక చేసి ఆయా అభ్యర్ధులకు త్వరలో సమాచారం అందించడం జరుగుతుందని అధికార ప్రతినిధి డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎం.రమేశ్ బాబు, వీరభద్రుడు, ఎస్.ఈ (ఈఎం) సుదర్శన్ రెడ్డి, డీ వై.పీఎం, కార్పొరేట్ కృష్ణ, డివై.ఎస్ఈ (ఈఎం) సిహెచ్ వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నాయిని యాదగిరి దరఖాస్తు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ౹ "నేను కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితుడనై, కార్యకర్తగా మొదలుకొని రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగాను. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకత్వం ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు.ఇప్పటివరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ వర్గానికి లభించలేదు. ఈసారి పార్టీ అధినాయకత్వం ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని బీసీ వర్గానికి అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీ లకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి పెద్ద మద్దతు ఉంటుంది అన్నారు. "రాబోయే రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గంతో పాటు మొత్తం సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో పార్టీ కార్యకర్తలతో కలసి పనిచేస్తానని పార్టీ అధినాయకత్వం నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే, ఆ విశ్వాసానికి తగిన విధంగా కృషి చేస్తాను" అని నాయిని యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయిని యాదగిరి అభ్యర్థిత్వానికి పార్టీ శ్రేణుల్లో మంచి స్పందన కనిపిస్తోంది. బీసీ వర్గానికి పదవి ఇవ్వాలని కోరుతూ అనేక మంది కార్యకర్తలు నాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## టపాసుల విక్రయానికి ఈ చోటు సరైనదేనా..?

**షాద్ నగర్ లో శశికళ కన్వెన్షన్ సురక్షితమేనా..?**

**బహుళ అంతస్తులలో టపాసుల విక్రయాలు ఏమిటో..?**

**నిబంధనలు గాలికి.. అధికారులు ఇంటికి**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** టపాసులు విక్రయించే వారు నిబంధనలను తప్పకుండా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.. అయితే సంబంధిత అధికారులు టపాసుల విక్రయానికి సంబంధించిన స్థలాలను వారు పెట్టే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా విశాలంగా ఉన్న ఫంక్షన్ హాల్ లేదా గ్రౌండ్ స్థాయి భవనాలు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు వీరికి అనుమతి కల్పించాల్సిన అవసరం ఉంటుంది అయితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో బహుళ అంతస్తులు టపాసుల విక్రయానికి అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనివల్ల బహుళ అంతస్తుకు విప్లయ్యు కోసం వెళ్లే ప్రజలకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే భారీ నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిని పరిశీలించిన అగ్నిమాపక శాఖ అధికారులు సైతం నోరు మెదపకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. టపాసులు విక్రయదారులు తమ ఇష్టం వచ్చినట్లు టపాసులు అమ్మే స్వేచ్ఛ లేదు. ఏ ప్రమాదాలు జరగకుండా అనువైన ప్రదేశాలు తదితర స్థలాల్లో టపాసులను పెట్టాల్సి ఉంటుంది. ఇప్పటి వరకే పట్టణంలో జన సంచారం మధ్య ఎక్కడ టపాసులు వికరించకుండా అధికారులు వీటిని పట్టణం పులిమెరులకు తరలించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇప్పుడు శశికళ కన్వెన్షన్ టపాసుల విక్రయానికి ఎంత మేరకు సురక్షితమో ? అగ్నిమాపక శాఖ అధికారులకే తెలియాలి. నిబంధనలు గాలికి అధికారులు ఇంటికి అన్నట్లు ఉంది ఈ వ్యవహారం..

# ప్రపంచ ఎనస్తీషియా దినోత్సవం పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఘనంగా జరిగింది





**మత్తు వైద్యులు జీవనరక్షకులు ప్రిన్సిపల్ డా. హేమలతాదేవి**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ప్రపంచ ఎనస్తీషియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజ్, పాడేరు లో గురువారం వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఎనస్తీషియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపల్ డా. డి. హేమలతాదేవి, విభాగాధిపతులు, అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రముఖ వైద్య శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎనస్తీషియా వైద్యుల సేవలపై ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఎనస్తీషియా విభాగాధిపతి డా. సతీష్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి శస్త్రచికిత్స వెనుక ఎనస్తీషియా వైద్యుల అజ్ఞాత కృషి ఉంటుంది. మత్తు మందుల సరైన మోతాదులు, శరీరంలోని ప్రతిచర్యలను పరిశీలిస్తూ రోగి ప్రాణాలను కాపాడటంలో ఎనస్తీషియా వైద్యులు కీలక పాత్ర పోషిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా మత్తు వైద్యుల ప్రశాంత నిర్ణయశక్తి, నైపుణ్యం రోగి భద్రతకు మూలం" అని వివరించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న కాలేజీ ప్రిన్సిపల్ డా. డి. హేమలతాదేవి మాట్లాడుతూ "మత్తు వైద్యులు నిజమైన జీవనరక్షకులు. వారు రోగి అవగాహన లేకుండా శస్త్రచికిత్సను సజావుగా జరిగేలా చూస్తారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఎనస్తీషియా వైద్యులు ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించారు. ఆ సమయాల్లో వారి ధైర్యం, త్యాగం మరువలేనివి" అని పేర్కొన్నారు. అలాగే ఆమె విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ, "వైద్యశాస్త్రంలో ప్రతి విభాగం సమానంగా ముఖ్యం. ఎనస్తీషియా రంగం రోగి సంరక్షణలో కీలకమైన స్థానం పొందింది. కొత్త సాంకేతికతలతో ఈ విభాగం మరింత అభివృద్ధి చెందుతోంది" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు ఎనస్తీషియా రంగంలోని కొత్త పరిశోధనలు, శాస్త్రీయ పద్ధతులు, వైద్య భద్రత ప్రమాణాలపై వివరణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు "ఎనస్తీషియా సేఫ్టీ", "మోడరన్ ట్రెండ్స్ ఇన్ అనస్తీషియా" అనే అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమం చివరగా ఎనస్తీషియా విభాగంలోని వైద్యులు మరియు విద్యార్థులకు సర్టిఫికేట్‌లు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: డా. సతీష్ కుమార్ (విభాగాధిపతి), డా. లలిత, డా. శివప్రసాద్, డా. రమ్య, డా. కిరణ్, వివిధ విభాగాల హెడ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మత్తు వైద్యులు రోగి భద్రతకు అజ్ఞాత కాపరులు డా. సతీష్ కుమార్ కోవిడ్ కాలంలో ఎనస్తీషియా వైద్యుల సేవలు మరువలేనివి ప్రిన్సిపల్ డా. హేమలతాదేవి వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సులు, సర్టిఫికేట్‌ల ప్రదానం ప్రపంచ ఎనస్తీషియా దినోత్సవం సందర్భంగా పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపల్ డా. డి. హేమలతాదేవి, విభాగాధిపతి డా. సతీష్ కుమార్ ఇతర అధ్యాపకులతో కలిసి పాల్గొన్న దృశ్యం.

# బీసీ రిజర్వేషన్ ల పై కేంద్రం రాజకీయ ఆటలు

**బీసీ రిజర్వేషన్ ల అమలుకు అడ్డుకట్ట వేస్తున్న కేంద్రం**
**బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి**
**సిపిఎం ఆధ్వర్యంలో నేడు చలో రాజ్ భవన్ ముట్టడి**
**మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే.రమేష్**





**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుపై కేంద్రం రాజకీయ ఆటలు ఆడుతుందని, సామాజిక న్యాయం కోసం, పేద వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం, అవసరమైన ఈ రిజర్వేషన్లను అడ్డుకోవడం, బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన చర్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ లు విమర్శించారు. గురువారం స్థానిక శ్రామిక భవనంలో తోట పద్మ అధ్యక్షతన మణుగూరు మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుంటుందని అన్నారు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని, ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారని గుర్తు చేశారు అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి గవర్నర్లకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందన్నారు అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలని కాలయాపన చేస్తుందని ఆరోపించారు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల అమలకు అడ్డుపడే ప్రయత్నాలను సిపిఎం గట్టిగా ఎదుర్కొంటుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పార్టీ యంత్రాంగం సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని, అక్టోబర్ 17 న చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మండల కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం విధానాన్ని వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, కోండ్రు గౌరీ, గుండి భీమయ్య, పల్లపు నాగేశ్వరరావు, కుంజరాజు, పసునూరి సంజీవరెడ్డి, ఆర్ శ్రీను, ఎస్కే ఖతిజా బేగం, బి.సత్యనారాయణ, గుండి రమేష్, బండారు సారిక తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్టు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** తేదీ:08.10 2025న జగ్గారం రోడ్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా 6498 అనే నంబర్ గల లారీ ఇసుక లోడుతో రాగా దానిని తనిఖీ చేయగా దాని డ్రైవర్ నాతి రాములు వే బిల్లును చూపించినాడు. దానిపై అనుమానం వచ్చి గట్టిగా అడగగా అది నకిలీ వే బిల్ అని దాన్ని తమ ఓనరు హైదరాబాద్ నకు చెందిన కర్నాటి శివశంకర్ ఇచ్చి పంపినాడని తెలిపినాడు. అలాగే రామానుజవరం ర్యాంపులో ఒక వ్యక్తి తనకు డిడి లేకుండా ఇసుక లోడ్ చేసినాడని తెలిపినాడు.దీనిపై లారీని సీజ్ చేసి . అశీ. 189/2025 318(4),336(2), 340(2), 3 (5) , కేసు నమోదు చేయనైనది రామానుజవరం ఇసుక ర్యాంపు నందు తనిఖీ చేయగా అక్కడ పనిచేసే టీజీఎండిసి కి సంబంధించిన ముగ్గురు ఉద్యోగులు దగ్గు నిఖిల్ దీప్, నాగేల్లి మధు, బుల్లెద్దు అనిల్ అనువారు డిడి లేకుండా ఇసుకను లారీలో లోడ్ చేసినారని అలాగే ఇసుకను లోడ్ చేసే జెసిబి డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ దానిని లోడ్ చేసినాడని అతనికి లోడ్ చేయమని ర్యాంపులో సూపర్వైజర్ గా పని చేసే సతీష్ రెడ్డి ఫోన్ చేసి చెప్పినాడని తెలిసినది. అలాగే కర్నాటి శివశంకర్ గురించి తెలుసుకొని హైదరాబాద్ హయత్ నగర్ లోని అతని ఇంటి వద్దకు వెళ్లగా నేరం ఒప్పుకొని వే బిల్లులు తానే తయారు చేసే వాడిని దానికి ఉపయోగించే లాప్టాప్ మరియు ప్రింటర్ అలాగే రామానుజవరం సంబంధించిన స్టాంపును స్వాధీనం చేసుకోవడం జరిగింది. శివశంకర్ తనకు వే బిల్లు తయారు చేయడంలో తన ఊరు సంస్థాన్ నారాయణపురం మండలం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకకు చెందిన కిరణ్ అనే అతను వే బిల్లులు తయారు చేయడం నేర్పించినాడని, అంతకుముందు కిరణ్ పై 2023వ సంవత్సరంలో నకిలీ వే బిల్లుల తయారు చేసినందుకు వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయి జైలుకు కూడా వెళ్లినాడని తెలిపినాడు. తాను కిరణ్ కలిసి పలు రీచ్ లకి సంబంధించిన నకిలీ వే బిల్లులు తయారు చేసి పలుమార్లు ఇసుక అక్రమ రవాణా చేసినామని తెలిపినాడు.



**అరెస్టు అయిన వ్యక్తుల వివరములు**

1- కర్నాటి శివ శంకర్ తండ్రి రాములు, 34 సం"రాలు, కులం గౌడ, లారీ ఓనర్ పుట్టపాక గ్రామం, సంస్థాన నారాయణపూర్ మండలం, యదాద్రి భువనగిరి జిల్లా. 4).నాతి రాములు, తండ్రి నరసింహ రావు, 42సం"రాలు, కులం గౌడ, డ్రైవర్, జనగాం గ్రామం, సంస్థాన నారాయణపూర్ మండలం, యదాద్రి భువనగిరి జిల్లా.5) ఇరగదిల్ల ఉపేందర్ తండ్రి ఎల్లయ్య, 35సం"రాలు, హిటాచి డ్రైవర్ బ్రాహ్మణపల్లి గ్రామం, మహబూబాబాద్ మండలంజిల్లా.6) దగ్గు నిఖిల్ దీప్ తండ్రి రాజేశ్వర్ రావు, 29సం"రాలు, టీజీఎండీసీ ఇసుక రీచ్ సూపర్వైజర్. నీరుకుళ్ళ గ్రామం, ఆత్మకూర్ మండలం, హన్మకొండ జిల్లా.7) నాగేల్లి మధు తండ్రి అమరయ్య, 38సం"రాలు,టీజీఎండీసీ ఇసుక రీచ్ సూపర్వైజర్ అమీనపురం గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా.8) బోల్లేదు అనిల్ తండ్రి ధర్గయ్య, 41సం"రాలు, టీజీఎండీసీ సెక్యూరిటీ గార్డ్ అమీనపురం గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా.

**పరారీలో ఉన్నవారు**

-2 ఇ.కిరణ్ (వే బిల్లు తయారు చేసిన వ్యక్తి), -3 సతీష్ రెడ్డి( రామానుజవరం ఇసుక ర్యాంపు), -9 సుర్వే శ్రీకాంత్ ( లారీ ఓనర్) ఎవరైనా నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేసినా, చేయాలని చూసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఈ కేసులో ఇంకా కొంతమంది అరెస్టు కావలసి ఉన్నందున ఈ కేసులో ఎవరికైనా ప్రమేయం ఉంటే వారిని అరెస్టు చేయడం జరుగుతుంది. ఈ కేసుకు సంబంధించిన వివరములు గాని నకిలీ వే బిల్లుల గురించిన వివరములు గాని ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం ఎస్హెచ్ఓ సెల్ 8712682093, ఎస్డిపిఓ మణుగూరు సెల్ నెంబర్. 8712682006 ని సంప్రదించగలరు.

## 42% రిజర్వేషన్ల కోసం 18న జరుగు రాష్ట్ర బందును జయప్రదం చేయండి

**గజ్వేల్ పట్టణంలో సన్నాహక సమావేశం**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** గజ్వేల్ ప్రెస్ క్లబ్ నందు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు కోసమై ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 18వ తారీఖున బీసీ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర బందును విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదలి రావాలని అదేవిధంగా మిగతా సమాజం కూడా బందుకు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఆనాడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాలకు కూడా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో భవిష్యత్తు ప్రభుత్వాలు రిజర్వేషన్ ద్వారా వారి అభ్యున్నతికి పాల్పడాలని ఆనాడే చెప్పారు కానీ ఇప్పటికీ బీసీ సమాజం ఇంకా వెనుకబాటుకు వివక్షకు గురి అవుతూనే ఉందని ఆవేదన వెలిబుచ్చడం జరిగింది ఇప్పటికైనా పార్టీలు చిత్తశుద్ధితో బీసీలకు సముచిత రిజర్వేషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని పిలుపునివ్వడం జరిగింది నోటిమాట ద్వారా కాకుండా ఒక రాజకీయ ఓటు బ్యాంకుగా చూడకుండా కచ్చితంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా ఈ ఐక్యవేదిక భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటుందని తెలపడం జరుగుతుంది. కాబట్టి ఇప్పుడు కాకపోతే బీసీ బిడ్డలారా మనకు భవిష్యత్తు ఉండాలని అనుకుంటే ఇప్పుడే ముందడుగు వేయాల్సి ఉంటుంది కాబట్టి బందులో మన యొక్క సత్తా ఏందో చూపెట్టి మన హక్కును సాధించే విధంగా ప్రయత్నం చేద్దాం .అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ కు అసెంబ్లీలో తమ సంపూర్ణ మద్దతును తెలియజేసినవి కాబట్టి పార్టీలకతీతంగా ఈ బందును సక్సెస్ చేయగలరని మనవి జై బీసీ జై జై బీసీ. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నరసింహారావు, మరికంటి కనకయ్య ముదిరాజ్ గుంటుకు శీను ముదిరాజ్ నాగపురి రమేష్(కుమ్మరి),గడియారం స్వామి చారి సందబోయిన ఎల్లం,ముత్యాల విఠలాచారి నాగపురి బాబు(కుమ్మరి) బండ్ల స్వామి(మున్నూరుకపు),కుమ్మరి పోచయ్య సుధాకర్(రజక) కొమ్ము నరేష్ యాదవ్ దండే యాదగిరి(పద్మశాలి ),కుమ్మరి యాదగిరి రామ్గారి శ్రీధర్(రజక ),చిక్కుడు ప్రసాద్ ముదిరాజ్,కానుగుల రమణకర్ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతాలు చేయాలి.. అంతర్జాతీయంగా ఎదగాలి..

**పులి పిల్లను సత్కరించిన జర్నలిస్ట్ కేపీ, లక్కాకుల రమేష్ కుమార్..**

**ఇలాంటి ప్రతిభావంతులకు అండగా ఉంటామని హామీ..**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** అతి చిన్నతనంలోనే పులి పిల్లలా అద్భుతాలు చేసి చరిత్ర సృష్టించడం మామూలు విషయం కాదని, ఇలాంటి బాలికల అవసరం దేశానికి ఎంతో ఉందని జర్నలిస్ట్ లు కెపి, లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కూతురు భవ్య తేజినీ అండర్ 17 లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకాన్ని సాధించిన నేపథ్యంలో బుధవారం బాలికను ఘనంగా శాలువాతో సత్కరించారు. జంగయ్య తన కూతురుతో కలిసి బుధవారం జర్నలిస్ట్ కేపీ స్వగృహానికి చేరుకుని బాలికను పరిచయం చేశారు. బాలికకు తమ ఆశీస్సులు కావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక తాను ఎంచుకున్న రంగంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగి అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. బాలికకు తామ నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుత తరుణంలో ఇలాంటి యుద్ధ విద్యల్లో బాలికలు ఆరితేరవలసిన అవసరం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు..

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ వృధాగా పోతున్న మంచి నీరు..

**నెలకోసారి పగిలిపోతున్న మిషన్ భగీరథ పైప్లైన్.. పట్టించుకోని అధికారులు..**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీనికోసం వేల కోట్లు రూపాయలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చు చేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధా గా మారుతుంది. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్కార్ పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండా పోతున్నాయి. ఇలాంటి ఘటన తాజాగా మరోసారి కేశంపేట మండల పరిధిలో పోమాల్ పల్లి గ్రామంలో గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు పైపు లీకేజీ అయి వృధాగా పోతున్నాయి.. ఇలా నెలకి ఒకసారి పైపులైకై నెలకు ఒకసారి నీళ్లు వృధాగా పోతున్నాయి. ఊరు మధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్నాయి. అయినా కూడా మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా మిషన్ భగీరథ నీళ్లు నెలకు ఒకసారి లీక్ అయి వృధాగా పోతుండడంతో అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం పై గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. వాటికి మరమ్మతులు చేస్తున్న నెలల ఒకటి రెండుసార్లు ఇలా పైప్ లైన్ లీకై నీళ్లు వృధాగా పోతుండడంతో పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. నెలకు ఒకసారి పైపులను లీక్ అవుతూ ఇలానే వృధాగా నీరు వెళ్తుందని గ్రామస్తులు.. ఏదో రిపేర్ చేసేమా వెళ్లేమని తూతూ మంత్రంగా పనులు చేసి చేతులుదులుపుకుంటున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఇలా ప్రతి నెలకోసారి రిపేర్ అవ్వడంతో సమస్యను పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సమస్య పునరావృతం కాకుండా చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# ఉప్పరిగడ్డ తాండకు సర్వే గండం...

సర్వేయర్ రాడు...సమస్య తీరదు....
సర్వేకు సమయం లేదు.. శ్రీనాథ్ కు టైం లేదు...
ఎడి సర్వేయర్ నుండి కబురందిన్న సారుకు కనికరమే లేదు...
కలెక్టర్ నుండి ఆదేశాలోచ్చిన ఐ డోంట్ కేర్ అంటున్న సర్వేయర్ శ్రీనాథ్..పై స్పెషల్ కథనం...



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** భూ తగాదాలలో బెంబేలెత్తుతున్న రైతన్నలకు అండగా నిలవలసిన రెవెన్యూ యంత్రాంగం అడుగుగడున అడ్డు పడుతుంది.. ఏళ్ల తరబడి మూలుగుతున్న సమస్యకు మూల కారకులుగా మారుతూ సమస్య పరిష్కారానికి ఎలాంటి ముందడుగు వేయకుండా అన్నదాతలను నానాఅవస్థ పెడుతున్న భూ వ్యవహారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ శివారులో వెలుగు చూసింది.. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే... ఫరూఖ్ నగర్ మండలం ఉప్పరిగడ్డ తాండకు చెందిన దరఖాస్తుదారు అయిన మహిళ రైతు రాధిక గత 2023 సంవత్సరం నుండి తమకు సంబందించిన 601 సర్వే నెంబర్ లోని భూ సర్వే కొరకు దరఖాస్తు చేసుకుని పట్టాదారులకు సంబంధించిన హద్దులను కేటాయించి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విన్నవిస్తూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయాలలో దరఖాస్తు చేసుకొనగా అట్టి విషయంలో అప్పటి సర్వేయర్ భీమ్లా నాయక్ సర్వే నిమిత్తమై ముందడుగు వేయగా మిగిలిన కబ్జాదారుల నుంచి అబ్జెక్షన్ రావడంతో అర్థాంతరంగా సర్వే ను నిలిపివేస్తూ ఇష్ట రీతిగా వ్యవహరిస్తూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో విసిగిపోయిన దరఖాస్తుదారు రాధిక సర్వేయర్ భీమ్లా నాయక్ వ్యవహారం పై కలెక్టరేట్లో ఫిర్యాదు చేసి తమ సమస్య పరిష్కరించాలని 601 సర్వేనెంబర్ లో గల భూమిని ఎడి సర్వే చేయాలని మరల దరఖాస్తును కలెక్టరేట్లో నమోదు చేసింది.. వెంటనే అప్రమత్తమైన ఉన్నతధికారులు ఫైల్ నెంబర్ 3/1336/2024) ప్రకారం సర్వే నిర్వహించాలని స్థానిక ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేస్తూ మండల సర్వేయర్ ను ఆ తంతు పూర్తి చేయాలని తెలియజేసింది.. ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి సర్వేయర్ భీమ్లా నాయక్ బదిలీపై వెళ్లడం మరో సర్వేయర్ కృష్ణయ్య కందుకూరు షాద్ నగర్ ఆర్డిఓ కార్యాలయాల్లో పని నిమిత్తం తూతూ మంత్రంగానే సర్వే వ్యవహారంపై నోటీసులు సమర్పించి కథను మామ అనిపించారు.. అనంతరం ప్రస్తుతం ఉన్న సర్వేయర్ శ్రీనాథ్ చేతికి ఉప్పరిగడ్డ తండా 601 భూమికి సంబంధించిన భూసర్వే వ్యవహారం చేరుకుంది.. దానిపై కాస్త ఆలస్యంగా నైనా స్పందించిన సారు వారు పది నెలల అనంతరం రైతులకు నోటీసులు జారీ చేస్తూ తేదీ 13- 10- 2025 సర్వే చేసేందుకు వస్తున్నామని అన్నదాతలను అలర్ట్ చేశారు..తీరా చూస్తే ఎమ్మార్వో, ఆర్డీవో,ఆఫీసుల్లో సర్వేను నిలిపివేయాలని అబ్జెక్షన్ వచ్చాయంటూ తలా తోక లేని సమాధానాలు చెబుతూ సర్వేను ముగించకుండా సమర్పయామి అంటూ సర్వేకు మరో మారు గండంగా మారరాని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...ఈ మొత్తం వ్యవహారంలో దరఖాస్తుదారుని ఫిర్యాదు కలెక్టరేట్లో నమోదు కాగా అందుకు భిన్నంగా ఎమ్మార్వో,ఆర్డీవో కార్యాలయాల్లో అబ్జెక్షన్ వచ్చిందంటూ సర్వే నిలిపివేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...సర్వే సమస్య పరిష్కార మార్గంలో సర్వేయర్ శ్రీనాథ్ వ్యవహారంపై రైతన్నలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు... చూడాలి మరి ఈ భూ సర్వే వ్యవహారం ఎలాంటి మలుపు తిరుగుతుంది...రైతులకు ఎలాంటి న్యాయం జరుగుతుంది...వేచి చూద్దాం.....

# కాంట్రాక్టర్ సార్ జర ఇటు చూడరు..

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఆగిన రోడ్డు నిర్మాణ పనులు..
ప్రమాదకర రోడ్డుపై ప్రయాణమెలా..?
అసంపూర్తిగా నిర్మాణ పనులు..
పట్టించుకోని అధికారులు..
ఇంకా ఎన్ని రోజులు ఈ ప్రయాణం..?
రాత్రుల్లల్లో వాహనదారులకు తప్పని తిప్పలు..
కంకర వేశారు...బీటీ మరిచారు.
ప్రయాణికులు..వాహనాదరుల పరిసర గ్రామ ప్రజల డిమాండ్..




**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** ఒకవైపు గ్రామీణ రోడ్లన్నీ అద్దంలా చేస్తున్నామంటూ పాలకులు చెబుతుంటే మరోపక్క అదంతా ఉత్తదే అంటూ వాహనదారులు ప్రయాణికులు ప్రజలు చెబుతున్నారు. ముఖ్యమైన రహదారులే ప్రమాదకరంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక విషయానికొస్తే కేశంపేట మండలం నుండి షాద్ నగర్ వరకు ఉన్న మెయిన్ రోడ్డు గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందులుగా మారడంతో మొన్నా మధ్య(దసరా పండుగకు)ముందు సోషల్ మీడియా వివిధ పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించారో ఏమో గానీ ఇప్పలపల్లి నుండి పాపిరెడ్డి గూడ శివారు వరకు సుమారు 5 కిలోమీటర్ల మేరకు కంకర వేయడం జరిగింది. కనీసం దసరా పండుగ పూటనైనా రోడ్డును పూర్తి చేస్తారనుకున్నారు కానీ, అది జరగకుండా బీటీ రోడ్డు పనులు నిలిచిపోయాయి అని వాహనదారులు ,ప్రయాణికుల స్థానికులు పేర్కొన్నారు. ఎలాగో వర్షాకాలం లేదు కాబట్టి మనల్ని ఎవరడుగు తారనుకున్నారో ఏమో కంకర వేసి వదిలేశారు కాంట్రాక్టర్ దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు గానీ,నాయకులు గానీ స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డును బీటీ రోడ్డు వేసి పూర్తిచేయాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు...

# ప్రేమ పేరుతో నమ్మించి గర్భవతిని చేసిన హెూంగార్డ్..

ఆబార్షన్ వికటించి తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి..





**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** ఆబార్షన్ వికటించి తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి చెందిన ఘటన ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో రాయికల్ గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు మధుసూదన్ ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోపర్చుకున్నాడు. ఆమె గర్భం దాల్చడంతో అబార్షన్ చేయడానికి యత్నించడంతో పరిస్థితి విషమించి ఆమె మృతి చెందింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామానికి చెందిన మధుసూదన్ (39) హెూంగార్డుగా పనిచేస్తున్నాడు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామానికి చెందిన బ్యాగరీ మౌనిక (29) ప్రైవేటు జాబ్ చేస్తుంది.. గతంలో ఆమె కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అయింది. ఈనెల 13న మధ్యాహ్నం మౌనిక ఫోన్ నుంచి ఓ వ్యక్తి మౌనిక తల్లి జయమ్మకు కాల్ చేశాడు. మౌనిక అత్తాపూర్ లోని జాయ్ ఆసుపత్రిలో ఉందని, ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపాడు. దీంతో వెంటనే జయమ్మ ఆసుపత్రికి చేరుకుంది.అప్పటికే మౌనిక చనిపోయి ఉంది.ఈ విషయమై ఆసుపత్రిలో ఉన్న వైద్యులను జయమ్మ సంప్రదించగా తీవ్ర రక్తస్రావంతో చనిపోయినట్లు వివరించారు. ఆసుపత్రికి తీసుకొచ్చేసరికి పరిస్థితి విషమించిందని, గర్భస్రావం జరిగి మృతి చెందినట్లు పేర్కొన్నారు. అక్కడే ఉన్న వ్యక్తిని జయమ్మ ప్రశ్నించగా.. తాను మధుసూదన్ అని, ముచ్చింతల్ గ్రామస్థుడైన అని తెలిపాడు. శంషాబాద్ లోని క్లూస్ టీం లో హెూంగార్డుగా పనిచేస్తున్నట్లు తెలిపాడు. తన కూతురుకు ఏమైందని జయమ్మ ప్రశ్నించగా తాను మౌనికను ఏడేళ్ల క్రితం కలిసినట్లు, అప్పుడు ఆమె పోలీస్ కానిస్టేబుల్ కోసం శంషాబాద్ లో ఉంటూ ప్రిపేర్ అయిందని తెలిపాడు.ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఏర్పడిన సాన్నిహిత్యంతో శారీరక సంబంధం ఏర్పడిందని, అనంతరం మౌనిక గర్భం దాల్చినట్లు తెలిపాడు. తాను గర్భవతినని మౌనిక మధుసూదన్ కు తెలిపింది. డాక్టర్తో మాట్లాడానని, తప్పనిసరిగా అబార్షన్ చేసుకోవాలని మధుసూదన్ ఆమెపై ఒత్తిడి తీసుకొచ్చాడు. అందులో భాగంగా ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం మౌనికను మధుసూదన్ పాలమాకుల గ్రామంలో ఉన్న ఆర్ఎంపీ వైద్యురాలు పద్మజ వద్దకు తీసుకెళ్లాడు. చికిత్స చేస్తుండగా మౌనికకు రక్తస్రావం జరిగింది. డాక్టర్ పద్మజ సూచన మేరకు కాటేదాన్ లోని జయదేవ్ హాస్పిటల్కు తీసుకెళ్లాడు. అక్కడ పరిస్థితి విషమించడంతో అత్తాపూర్ లోని జాయ్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి మౌనిక చనిపోయిందన్నట్లు తెలిపాడు. అదేవిధంగా పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తానని డాక్టర్కు ఆశ చూపించాడు. ఈ మేరకు మృతురాలి తల్లి బ్యాగరీ జయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడు మధుసూదన్ పై రేప్ కేసుతోపాటు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అబార్షన్ చేసిన నిందితురాలు పద్మజ పై కేసు నమోదు చేశారు ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

## బీసీ లకు 42% రిజర్వేషన్స్ 9 షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలి..

షాద్ నగర్ సరితకి విజ్ఞాపన పత్రం అందించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈరోజు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సరిత కలిసి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలకు 42% రిజర్వేషన్ 9 షెడ్యూలో చేర్చి పక్కగా అమలు చేయాలని అందుకోసం ఈ రాష్ట్రంలో విశారదన్ మహారాజ్ నాయకత్వంలో ఏర్పడ్డ బీసీల రిజర్వేషన్స్ కోసం తీవ్ర పోరాటం చేస్తుందని గుర్తు చేశారు తదనంతరం ధర్మసమాజ్ పార్టీ నాయకులు సరిత కి విజ్ఞాపన పత్రం అందించారు..అలాగే ఫరూఖ్ నగర్ మండలానికి సంబంధించిన జడ్పిటిసి ఎంపీపీ చాలా సంవత్సరాల నుంచి ఎస్సీ రిజర్వేషన్ రాలేదని గుర్తు చేశారు మండలంలో ఎస్సీ జనాభా అధికంగా ఉందని ఈసారి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలానికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు గంట్లవెల్లి రాకేష్, జిల్లా నాయకులు నరసింహ, స్టాలిన్ రవీంద్ర మహారాజ్, చెన్నగళ్ళ నరేష్, కంసాన్ పల్లి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారుడిని ఢీకొన్న పాల బండి..

చిన్నారుడి విరిగిన కుడికాలు..
కమ్మదనం గ్రామంలో ఘటన..
కమ్మదనం నుండి మధురపూర్ వరకు నూతన బీటీ రోడ్డు వేయడంతో అతివేగంగా నడుస్తున్న వాహనాలు..
ప్రమాదాలు జరగకుండా వెంటనే స్పీడు బ్రేకర్లు వేయాలని గ్రామస్తుల డిమాండ్..
జరగరాని నష్టం జరిగితే దీనికి బాధ్యులు ఎవరు అనే గ్రామస్తులు ఆవేదన..





**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో కమ్మదనం గ్రామంలో చిన్నారుడిని అతివేగంతో వస్తున్న పాల వాహనం డికొన్నది..ఈ ప్రమాదంలో కుడి కాలు విరిపోయింది.. హుటాహుటిన షాద్ నగర్ పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.. పరిస్థితి సీరియస్ ఉండడంతో అక్కడి నుండి హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది..ఈ మధ్య కాలం లోనే కమ్మదనం నుండి మధురపూర్ వరకు నూతనంగా బిటీ రోడ్డు వేయడం జరిగింది. నిత్యం ఈ రోడ్డుపై అధిక సంఖ్యలో వాహనాలు అతివేగంతో ప్రయాణిస్తున్నాయి. ఈ రోడ్డుకు అనుకోని ఇళు ళ్ళ ఉన్నాయి. ఈ రోడ్డు పై వాహనం నిత్యం అతివేగం వల్ల ప్రయాణించడంతో ఏదైనా జరగానాని నష్టం జరిగితే దీనికి ఎవరు బాధ్యులని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఈ రోడ్డుపై వెంటనే స్పీడు బ్రేకర్లు వేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటా పి ఎల్ ఆర్(దీపావళి)బోనస్ చెల్లించాలి



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గురువారం నాడు పోచారం మున్సిపాలిటీ చౌదరి గూడ ఓ. యూ కాలనీ లో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులకు గత నెల 29 వ తేదీన 2024-2025 ఆర్థిక సంవత్సరం లో సంస్థ లాభాల వాటాలో 34శాతం చెల్లించడం వలన కార్మికులు ఉత్సాహంగా దసరా పండుగ జరుపుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు చెల్లించే ఈ సంవత్సరపు పి ఎల్ ఆర్ బోనస్ రూ.1,03,000 ఈ నెల 17 న చెల్లిస్తామని యాజమాన్యం పత్రిక ప్రకటన ద్వారా తెలిపింది. కానీ ఆర్థిక సంవత్సర లాభాల వాటా, దీపావళి బోనస్ కూడా పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు ఒకే తేదీన చెల్లింపులు గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుట లేదు. రిటైర్డ్ ఉద్యోగులకు సంస్థ చెల్లించిన ప్రావిడెంట్ ఫండ్,గ్రాట్యుటీ సొమ్ము ఇంటి నిర్మాణాలు,కుటుంబ సభ్యుల వివాహాలకు ఖర్చు చేయబడింది.30,40 సంవత్సరాలు సంస్థ అభివృద్ధికి పాటు పడి గత ఆర్థిక సంవత్సరం లో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు లభించే లాభాల వాటా, దీపావళి బోనస్ కొరకు నిరీక్షించడం బాధాకరమైన విషయం.సాంకేతికంగా అగ్రగామిగా ఉండి క్షణాల్లో గణాంక వివరాలు తెలిపే వ్యవస్థ ఉన్నప్పటికి చెల్లింపులో జాప్యం ఎందుకో అని రిటైర్డ్ ఉద్యోగులు వాపోతున్నారు. కనుక పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు కూడా ఈ నెల 17 న దీపావళి బోనస్ తో పాటు పెండింగ్ లో ఉన్న లాభాల వాటా చెల్లించి రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలలో దీపకాంతులు వెదజల్లాలని,సింగరేణి విశ్రాంత ఉద్యోగులు యాజమాన్యాన్ని వేడుకుంటున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు కంచ బీరయ్య,గీస కనకయ్య, పొగాకు రవీందర్, ఎం.డి.రఫీక్ అహమద్,కె.జి రాజు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ దౌర్జన్యం..

**మున్సిపాలిటీ చెప్పిన వినకుండా నిర్మాణం..**
**తిరుమల కాలనీలో ఘటన..**
**కోర్టులో స్థల వివాదం ఉన్నప్పటికీ బేఖాతరు..**
**మున్సిపాలిటీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన బాధితుడు రాజేందర్ సింగ్..**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణంలోని తిరుమల కాలనీలోనీ ఇంటి స్థలంపై వివాదం నడుస్తుండగా బాధితుడు న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాడు. అయితే పోలీసు శాఖకు చెందిన ఓ వ్యక్తి ఈ స్థలం తనదేనని కబ్జా చేసి ఇప్పుడు మున్సిపాలిటీ అనుమతి లేకుండా అక్రమంగా దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని బాధితుడు మీడియా ముందు వాపోతున్నాడు.పట్టణంలోని తిరుమల కాలనీలో రాజేందర్ సింగ్ అనే వ్యక్తి సర్వే నంబర్ 271 లో 2016 సంవత్సరంలో 484 చదరపు గజాల స్థలాన్ని కొన్నారు.తన ఖాళీ స్థలం పక్కనే ఇదే సర్వే నెంబర్లో జరుపుల వెంకట్ రాములు అనే వ్యక్తికి 968 చదరపు గజాల స్థలం ఉండేది. ఇందులో మంగా రఘు అనే వ్యక్తికి 2004లో 200 గజాల స్థలాన్ని విక్రయించాడు. ఆ తర్వాత మంగా రఘుకు మళ్లీ 2015లో 400 గజాల స్థలాన్ని విక్రయించాడు. అదేవిధంగా మంగ అనసూయకు 268 చదరపు గజాలను విక్రయించాడు. ఇదే సంవత్సరం 300 చదరపు గజాల స్థలాన్ని కురువ మహేందర్ కు విక్రయించాడు. జరుపుల వెంకటరాములకు ఉన్న 968 గజాలో స్థలంలో మొత్తం 1168 స్థలాన్ని విక్రయించాడు. అంటే దాదాపు 200 గజాల స్థలాన్ని అక్రమంగా ఇతరులకు విక్రయించాడు. కురువ మహేందర్ వద్ద ఉన్న 300 చదరపు గజాలలో ఆరేటి విజయ ఆరేటి కవిత 150 గజాల చొప్పున రెండు ప్లాట్లను మొత్తం మూడు వందల గజాలను కొనుగోలు చేశారు. తిరిగి వీరు ఎం నారాయణకు, శివాజీలకు విక్రయించారు. 200 గజాల స్థలాన్ని ఎక్కువగా విక్రయించిన జరుపుల వెంకట్ రాములు తప్పిదం వల్ల అక్కడ స్థలం లేకపోగా రాజేందర్ సింగ్ కు ఉన్న స్థలంలోకి నారాయణ అనే వ్యక్తి వచ్చి కబ్జా పెట్టినట్లు రాజేందర్ సింగ్ ఆరోపిస్తున్నారు.అయితే ఈ స్థలంలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్న నారాయణ అనే కానిస్టేబుల్ విషయంలో బాధితుడు ఇప్పటికే స్థల వివాదంపై కోర్టును ఆశ్రయించారు. అదేవిధంగా దీనికి సంబంధించిన స్టే ఉత్తర్వులను తదితర రికార్డులను మున్సిపాలిటీకి వివరించారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి వాటిని పరిశీలించి సంబంధిత స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని ఆదేశాలు జారీ చేశారు. అయితే సంబంధిత కానిస్టేబుల్ దౌర్జన్యంగా వివాదాస్పద స్థలంలో ఇంటి నిర్మాణ పనులు ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని రాజేందర్ సింగ్ ఆరోపిస్తున్నారు. బుధవారం ఉదయం కానిస్టేబుల్ నారాయణ కొంతమంది కార్మికులతో ఇంటి స్థలంలో హల్చల్ చేస్తూ నిర్మాణ కార్యకలాపాలకు సంబంధించిన సామాగ్రిని సిద్ధం చేస్తున్నాడంతో రాజేందర్ సింగ్ మున్సిపాలిటీకి ఫిర్యాదు చేశారు.అయితే మున్సిపల్ సిబ్బంది వచ్చి ఇక్కడ ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదని చెప్పడంతో వారితో సదరు వ్యక్తి వాగు విధానం పెట్టుకున్నాడని రాజేందర్ సింగ్ మీడియాకు వివరించారు. అదేవిధంగా అసలు శివాజీ అనే వ్యక్తి కొనుగోలు చేసిన స్థలంలో నారాయణకు ఏం పని అని ప్రశ్నించారు.అదేవిధంగా కోర్టులో పెండింగ్లో ఉన్న ఈ స్థల వివాదం పై ఎవరు స్థలం జోలికి పోకూడదని కమిషనర్ కూడా సూచించారని అలాంటి సమయంలో ఇందులో నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి కార్యకలాపాలు ఎలా చేపడుతున్నారని రాజేందర్ సింగ్ ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ సిబ్బంది తగువిధంగా స్పందించినప్పటికీ ఇక్కడ అతను తనకు ఏమి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నాడని మున్సిపాలిటీని దబయిస్తున్నాడని దీనిపై పోలీసు ఉన్నతాధికారులతో పాటు సంబంధిత శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని రాజేందర్ సింగ్ తెలిపారు.స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు అన్ని తన వద్ద ఉన్నాయని తాను కోర్టుకు అదే విధంగా పోలీసు ఉన్నతాధికారులకు కూడా సమర్పిస్తానని తెలిపారు. యోదాస్పద స్థలంలో కోర్టులో ఉన్నందున ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగకూడదని రాజేందర్ సింగ్ డిమాండ్ చేస్తున్నారు..

## పర్యవేక్షణ బాధ్యతల్లో ప్రాథమిక పాఠశాలల

## ఉపాధ్యాయులకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు,




**సామాన్యుడి అస్త్రం:** సామాన్యుడి అస్త్రం పర్యవేక్షణ బాధ్యతల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు, పి.ఎస్.హెచ్.ఎం.ఏ రాష్ట్ర నాయకులు నూతి మల్లన్న ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రొసీడింగ్ నంబర్ 70 తేదీ 10.10.2025 ద్వారా ఇకనుండి ప్రాథమిక పాఠశాలలలో ఎఫ్.ఎల్.ఎన్ పర్యవేక్షణ బాధ్యతలలో నోడల్ ఆఫీసర్లుగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, మెంబర్లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అవకాశం కలిపిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తూ పి.ఎస్.హెచ్.ఎం.ఏ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూతి మల్లన్న ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ధర్మారం మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘీభావంగా గ్రీన్ బ్యాడ్జ్ ధరించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విధుల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పి.ఎస్.హెచ్.ఎం.ఏ రాష్ట్ర నాయకులు నూతి మల్లన్న ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రొసీడింగ్ నంబర్ 70 తేదీ 10.10.2025 ద్వారా ఇకనుండి ప్రాథమిక పాఠశాలలలో ఎఫ్.ఎల్.ఎన్ పర్యవేక్షణ బాధ్యతలలో నోడల్ ఆఫీసర్లుగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, మెంబర్లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అవకాశం కలిపిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తూ పి.ఎస్.హెచ్ .ఎం.ఏ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూతి మల్లన్న ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో పర్యవేక్షణ బాధ్యతల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు, పి.ఎస్.హెచ్.ఎం.ఏ రాష్ట్ర నాయకులు నూతి మల్లన్న ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రొసీడింగ్ నంబర్ 70 తేదీ 10.10.2025 ద్వారా ఇకనుండి ప్రాథమిక పాఠశాలలలో ఎఫ్.ఎల్.ఎన్ పర్యవేక్షణ బాధ్యతలలో నోడల్ ఆఫీసర్లుగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, మెంబర్లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అవకాశం కలిపిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తూ పి.ఎస్.హెచ్.ఎం.ఏ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూతి మల్లన్న ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ధర్మారం మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘీభావంగా గ్రీన్ బ్యాడ్జ్ ధరించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విధుల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘీభావంగా గ్రీన్ బ్యాడ్జ్ ధరించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విధుల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్ లో పట్నర్షిప్ ఇస్తానని పంగనామాలు పెట్టిన సంజీవని హాస్పిటల్ వైద్యులు .

**అయోమయంలో దిక్కుతోచక హాస్పిటల్ ముందు బైఠాయించిన బాధిత కుటుంభం**

**50 లక్షల వరకు మోసపోయానని న్యాయంజరగక పోతే మరణమే దిక్కు అని ధర్నాకు దిగిన పడాల కిరణ్**

**హాస్పటల్ పై వేటు పడనుందా పాట్నర్ డబ్బుల వ్యవహారం పై ?**




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో సంజీవని మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ముందు వివాదం తలెత్తింది. గత ఇరవై సంవత్సరాలుగా దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను నడిపిస్తున్న పడాల కిరణ్, గురువారం కుటుంబ సభ్యులతో కలిసి హాస్పిటల్ ముందు ధర్నాకు దిగారు. డాక్టర్ సురేష్, ఉడుగుల సురేష్, కిషోర్ కుమార్ కాంసెట్టి ,ముగ్గురు డాక్టర్లు నాతో కలసి హాస్పిటల్ నడపాలని చెప్పారని, 30 శాతం వాటా వారికి, 10 శాతం నాకు ఇస్తామని హామీ ఇచ్చారని కిరణ్ తెలిపారు. హాస్పిటల్ ప్రారంభ సమయంలో నమ్మకంతో హాస్పిటల్ ఫర్నిచర్ మొత్తం సంజీవని హాస్పిటల్ కి ఇచ్చేశానని, కానీ తరువాత నన్ను పూర్తిగా పక్కన పెట్టారని కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. “గత మూడు సంవత్సరాలుగా నా వాటా గాని, నా ఫర్నిచర్ విలువ గాని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడినా వినలేదు.ఇవ్వమని అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారు. అని కిరణ్ ఆరోపించారు. మొత్తం యాభై లక్షల రూపాయల పెట్టుబడి పెట్టానని చెప్పిన కిరణ్, తనకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.హాస్పిటల్ ముందు ధర్నా కిరణ్ కుటుంబ సభ్యులతో కలిసి చేశారు.తమకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మాకు న్యాయం జరిగని పక్షంలో తాము పూర్తి స్థాయిలో హాస్పిటల్ పై విచారణ చేపిస్తామని చెప్పారు.

## డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలు




**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి:** మండలం ఏదుమోటల పల్లి గ్రామంలో గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ రవి నాయక్ పశువులు ఉన్న రైతులను పోగు చేసి సిద్ధముగా ఉండి కార్యక్రమములో పాల్గొన్నారు. రైతులు మేక తిరుపతి రెడ్డి, బగత్ రెడ్డి, చిల్వేరి మోహన్, పోతం సురేష్, పోతం కిట్టు,ఐరవేణి ఎల్లయ్య, ఇరవేణి మీనయ్య మరియు తండాలో అజ్మీరా బాన్యా, అజ్మీరా రాములు, భూక్యా నాయక్, సిబ్బంది, వెటర్నరీ అసిస్టెంట్ మతీన్, ఓఎస్ వినీత్. గోపాలమిత్రలు– జానీపాషా, శంకరయ్య, తిరుపతి.

## రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**డి ఆర్ డి ఓ రఘువరన్**



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** కేంద్రంలో జ్యోతి సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జగిత్యాల డి ఆర్ డి ఓ రఘువరన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాబోవు ఖరీఫ్ సీజన్ లో వరి ధాన్య కొనుగోలను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని ఇందిర సమాఖ్య ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఏపీడి సుజాత డిపిఎం నారాయణ గొల్లపల్లి పెగడపల్లి మల్యాల ఏ పి ఎం లు వరి ధాన్య కొనుగోలు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు

## ఆదివాసి భూములు కబ్జా చేసిన వాళ్లపై చర్యలు తీసుకోండి

**కబ్జా భూములను నిర్వాసితులకు కొనుగోలు చేయొద్దు**



**సామాన్యుడి అస్త్రం అడ్డతీగల.** ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆదివాసి పట్టా భూములను అక్రమంగా నాన్ ట్రైబల్స్ కబ్జా చేసి అనుభవించడమే కాకుండా ఆ భూములను ప్రభుత్వం సేకరించబోతున్న పోలవరం నిర్వాసితులకు ల్యాండ్ టు ల్యాండ్ సేకరించే భూముల్లో అమ్ముకోవటానికి అడ్డతీగల మండల ప్రాంతంలో కొంతమంది నాన్ ట్రైబల్స్ అమ్ముకోవటానికి కుట్రలు చేస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను అన్నారు. గురువారం నాడు భూములు కోల్పోయిన ఆదివాసి బాధితులతో కలిసి అడ్డతీగల మండలం తాసిల్దార్ వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తి ఆధారాలు పరిశీలించిన మీదటే భూములు విక్రయాలు జరుగుతాయని అధికారులు చెప్పినప్పటికీ లోపాయ కార ఒప్పందం తోటి పోలవరం ముంపు మండలాల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ ఆదివాసి భూములను కబ్జా చేసి నాన్ ట్రైబల్స్ పోలవరం నష్టపరిహారం పొంది ఉన్నారని ఆయన ఈ సందర్భంగా అధికారులకు తెలియజేశారు. ఏ రిజిస్టర్ లో ట్రైబల్స్ పేరు ఉన్న భూములు మరియు ప్రభుత్వం పేరుతో ఉన్న భూములలో కూడా అక్రమంగా నాన్ ట్రైబల్స్ పరిహారం పొందిన సంఘటనలు దేవీపట్నం మండలంలో అనేకం ఉన్నాయని. ఇప్పుడు మల్ల ప్రభుత్వం నిర్వాసితులకు లాండ్ టు ల్యాండ్ సేకరించడంలో భాగంగా ముంపుకు గురికాని అడ్డతీగల రాజవొమ్మంగి వైరామవరం, గంగవరం తదితర ప్రాంతాలలో భూసేకరణలు జరుగుతున భాగంగా ఆదివాసి భూములను ప్రభుత్వ భూములను కబ్జా చేసిన నాన్ ట్రైబల్ భూ బకాసురులు ప్రభుత్వానికి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారని కావున స్థానిక రెవెన్యూ అధికారులు పోలవరం భూసేకరణ అధికారులు జిల్లా అధికారులు నాన్ ట్రైబల్స్ ఆక్రమించుకున్న భూములను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని ఆయన కోరారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న నాన్ ట్రైబల్స్ ఆధీనంలో ఉన్న భూములను ప్రభుత్వం బలవంతంగా ప్రభుత్వ అవసరాలకు నిర్వసితుల కొరకు స్వాధీనం చేసుకోవాలని. అలా కాకుండా ఆదివాసి భూములను ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసి ఆదివాసులను భూమిలేని వారిగా మార్చొద్దని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్ అడ్డతీగల మండల నాయకులు ముళ్ళ పురుషోత్తం, బాధిత ఆదివాసి లు తదితరులు పాల్గొన్నారు.

# వన్ సి.ఎస్.పి లో కార్మికుల ను వేదింపులకు గురి చేస్తున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలి.

– విధుల్లో ఉన్న కార్మికుల పై ఇన్ ఫార్మర్ గిరి చేస్తే అధికారుల ను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుంది.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తే సహించేది లేదు. సి.ఎస్.పి గేట్ మీటింగ్ లో అధికారుల పై మండి పడ్డ ఏఐటియుసి నాయకులు. సింగరేణి లో కార్మికులను వేదింపులకు గురి చేస్తే గుర్తింపు సంఘం ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మిక వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్న అధికారులను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ వన్ సి.ఎస్.పి లో అధికారులు కొంత మంది కార్మికులను, సూపర్ వైజర్ లను ఏర్పాటు చేసుకొని వారిని ఇన్ ఫార్మర్ లు గా, గూడ చారులు గా వాడుకుంటూ విధులు నిర్వహిస్తున్న కార్మికుల పై ఫోటోలు, వీడియోలు తీసి వారిని మానసికంగా వేదింపులకు గురిచేయడం ఏం విధానమని వారు మండి పడ్డారు, ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని, ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తూ కార్మికుల ను వేదింపులకు గురి చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. వన్ సి.ఎస్.పి అధికారులు నియంత లాగా వ్యవహరిస్తూ వారికి నచ్చిన కార్మికుల ను ఎలాంటి విధులు అప్పచెప్పకుండ ఉచితంగా మస్టర్లు ఇస్తూ ఇన్ ఫార్మర్ లు గా, గూడ చారులు గా పెట్టుకొని కార్మికుల విధుల్లో జోక్యం చేసుకుంటూ వారిని మానసికంగా వేదింపులకు గురి చేయడం ఏం విధానమని వారు అధికారుల ను ప్రశ్నించారు, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని లేనిచో కార్మికులే వారిని తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని, కార్మికుల కు ఏఐటియుసి అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు. సంస్థ రక్షణ కోసం కృషి చేస్తున్న సంఘం ఏఐటియుసి మాత్రమేనని, సంస్థ లో కార్మికుల కు అన్యాయం జరిగితే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని వారన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహేల్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, డిపార్ట్మెంట్ నాయకులు బి.సమ్మయ్య, జానీమియా, రాజేశ్వరరావు , సుభాష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

# హాజీపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

– పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి






**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా. ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ హాజీపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ కి సమాచారం సెట్ ద్వారా గురించి రిసెప్షన్ సిబ్బంది తో కమ్యూనికేషన్ సెట్ ద్వారా కంట్రోల్ రూమ్ కి మాట్లాడించడం జరిగింది. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టు లు గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజల లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ స్వరూప్ రాజ్ పాల్గొన్నారు.

# మీడియా ముందుకు వెళ్లకండి..
# కూర్చుని మాట్లాడుకుందాం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు. అయితే, కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం.

మంత్రి కొండా సురేఖ వ్యవహారం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపింది. తన మాజీ ఓఎస్డీ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు పట్ల మంత్రి సురేఖ కోపంగా ఉన్నట్టు కనబడుతోంది. మరోవైపు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా వ్యవహరించిన సురేఖ ఓఎస్డీపై చట్టపరమైన చర్యలకు సర్కారు యత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చిన పోలీసులను సురేఖ కుమార్తె సుష్మిత అడ్డుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. తమను టార్గెట్ చేశారని, రాష్ట్రంలో రెడ్ల రాజ్యం నడుస్తోందంటూ సుష్మిత మీడియా ముందు ఫైర్ అయ్యారు.

మరోవైపు ఈ వ్యవహారం గురించి తనకేమీ తెలియదని మంత్రి సురేఖ భర్త కొండా మురళి హన్మకొండలో చెప్పారు. తమ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసి వివాదం పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు. అదే సమయంలో తన కూతురును ఆయన వెనకేసుకొచ్చారు. కాగా, ఈ వివాదంపై మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి. అటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సురేఖ వ్యవహరించిన తీరు పట్ల సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. దేవాదాయ శాఖను ఆమె నుంచి తీసేసుకోవాలన్న యోచనలో ఉన్నట్టు సమాచారం.



### అసలేం జరిగింది?

తన నియోజకవర్గం హుజూర్‌నగర్‌లోని డెక్కన్ సిమెంట్స్‌లోని పనిచేస్తున్న ఓ వ్యక్తిని డబ్బుల కోసం కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ బెదిరించినట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో అతడిని విధుల నుంచి ప్రభుత్వం తప్పించింది. సుమంత్‌ను అదుపులోకి తీసుకుని విచారించాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అతడు సురేఖ ఇంట్లో ఉన్నాడన్న సమాచారంతో బుధవారం రాత్రి అక్కడికి వెళ్లారు. జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్‌లోని తమ ఇంటికి మఫ్టీలో వచ్చిన పోలీసులను సురేఖ కూతురు సుష్మిత అడ్డుకున్నారు. మంత్రి ఇంటికి పోలీసులు ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. ఈలోపు ఇంట్లో ఉన్న సురేఖ, సుమంత్ బయటికి వచ్చి కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### మా ప్రమేయం లేదు

ఈ నేపథ్యంలో మేడారం జాతర పనులను రోడ్లు భవనాలకు అప్పగిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖ వివాదంపై స్పందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిరాకరించారు. డెక్కన్ సిమెంట్ వివాదంలో తన ప్రమేయం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇదే వ్యవహారంలో తనపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి తోసిపుచ్చారు. డెక్కన్ సిమెంట్ వివాదంలో తన ప్రమేయం లేదని అన్నారు.

### తెలంగాణ కేబినెట్ భేటీ

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, ట్రో ఫేజ్-2 టెండర్లపై మంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. కొండా సురేఖ వివాదం నేపథ్యంలో కేబినెట్ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా, సురేఖకి మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి క్యాబినెట్ మీటింగ్‌కు హాజరు కావాలని కోరినట్టు తెలుస్తోంది.

### పొంగులేటిపై ఫిర్యాదు!

అంతకుముందు మేడారం పనుల టెండర్ల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్టు వార్తలు వచ్చాయి. తన శాఖకు సంబంధించిన రూ. 71 కోట్ల విలువైన పనులను తనవాళ్లకు ఇప్పించుకునేందుకు పొంగులేటి ప్రయత్నిస్తున్నారని సురేఖ ఆరోపించినట్టు తెలుస్తోంది. అప్పటి నుంచి పొంగులేటితో ప్రభుత్వ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు.

### మహేష్ గౌడ్ క్లారిటీ

మంత్రి కొండా సురేఖ వివాదంపై పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ స్పందించారు. ఈ వ్యవహారాన్ని తాను మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఎక్కడో కమ్యూనికేషన్ లోపం కనిపిస్తుందని, త్వరలో క్లారిటీ వస్తుందని మీడియా ప్రతినిధులతో చెప్పారు.

## చప్పిడి రామారావు కుమారుడు తిరుపతిరావు బౌతిక కాయనికి నివాళి



**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్ :** నందిగామ పట్టణం కాలనీ లో పార్టీ నాయకులు చప్పిడి రామారావు గ కుమారుడు తిరుపతిరావు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ నిన్న మరణించారు, సమాచారం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి వారి నివాసం లో అతని బౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

-మొదటిపేజీ తరువాయి

దీంతో, ఈ నిబంధనను ఎత్తివేయాలని క్యాబినెట్ నిర్ణయించింది" అని వివరించారు.

### 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

రాష్ట్రంలో ఈ వానాకాలపు సీజన్‌కు సంబంధించి 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రైతును రాజును చేయాలన్న ఉద్దేశంతో, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ వానాకాలంలో మొత్తం 1.48 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా వేసింది. ఇందులో 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులను కూడా సేకరించాలంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది" అని వివరించారు. ఇక, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని, వ్యవసాయ, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా శాఖల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ కూడా రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం ఆదేశించిందని చెప్పారు.

### మెట్రో రైలుపై అధికారుల కమిటీ

హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వివరించారు. మెట్రో పార్ట్-2ఏ, పార్ట్-2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను.. పీపీపీ మోడల్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయమై చర్చించామని, దీని సాధ్యాసాధ్యాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. సీఎస్ చైర్మన్‌గా ఏర్పాటు చేసే ఈ కమిటీలో ఆర్థిక, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శులు, న్యాయ శాఖ కార్యదర్శి, మెట్రో ఎండీ, పట్టణ రవాణా ప్రభుత్వ సలహాదారు సభ్యులుగా ఉంటారన్నారు. అధికారుల కమిటీ తన రిపోర్టును ఆర్థిక వనరుల సమీకరణ క్యాబినెట్ సబ్ కమిటీకి అందిస్తుందని, కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించిందని చెప్పారు.

### మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు ఇవే!

హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లలో 3 వ్యవసాయ కాలేజీలు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబరు 9 నాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయం.

భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు పది ఎకరాల భూమిని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం.

నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి మరో 7 ఎకరాల భూమి కేటాయింపు.

నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతానికి పెంచాలని తీర్మానం.

రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో రూ.10,547 కోట్లతో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ టెండర్లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడతారు. కొన్నిటిని రెండు, మరికొన్నిటిని నాలుగు లేన్లుగా విస్తరిస్తారు. ఈ నిర్ణయంపై సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రోడ్లు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తాయంటూ ఈ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి, సహచర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్అండ్‌బీ సర్కిళ్ల వారీగా మొత్తం 32 ప్యాకేజీల్లో పనులు చేపడతామని, మొదటి దశలో 10 ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. రాబోయే రెండున్నరేళ్లలో అన్ని రోడ్లు పూర్తి చేస్తామని చెప్పారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములను వినియోగించుకుంటున్నందున... ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాలను ఆ శాఖకు అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కృష్ణా-వికారాబాద్ బ్రాడ్ గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించింది. మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ తీర్మానం.

## 'బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు'

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వే షన్లలో వెనకడుగు వేసే ప్రకస్తే లేదని టీపీ సీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశా రు. గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ' కుల సర్వేకు ఆద్యులు రాహుల్ గాంధీ. స్వాతం త్ర్యం అనంతరం శాస్త్రీయ బద్దంగా కుల సర్వే నిర్వహించి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చాం. కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉ న్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం. బంద్ విజయవంతం కావాలి. బీసీ బంద్‌తో కనువిప్పు కలగాలి. అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు. రాహుల్ గాంధీ ఎవరి

# అదిరిపోయే యాక్షన్ సీన్లతో 'కాంతార చాప్టర్ 1' కొత్త ట్రైలర్




రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతార చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. అక్టోబర్ 2న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకు రూ. 680 కోట్లకు పైగా వసూళ్లను సాధించి పలు రికార్డులను బద్దలు కొడుతోంది. ఇప్పటికీ అత్యధిక థియేటర్స్‌లో రన్ అవుతున్న ఈ చిత్రం నుంచి కొత్త ట్రైలర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. దీపావళి కానుకగా గురువారం విడుదలైన ఈ కొత్త ట్రైలర్ సినిమాలోని కీలక సన్నివేశాలన్నింటిని చూపించారు. యాక్షన్ సీన్లను హైలెట్ చేస్తూ ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. రిషబ్ శెట్టి స్వీయదర్శకత్వంలో హీరోగా నటించి ఈ చిత్రంలో యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషించాడు. హొంబలే ఫిలింస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించింది.




## 'కె-ర్యాంప్' టీజర్, ట్రైలర్‌తో డీజే మిక్స్

తన సినిమాలను ప్రేక్షకులకు రీచ్ చేసేందుకు సాధ్యమైనంత కొత్తగా ప్రయత్నిస్తుంటారు యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన తన లేటెస్ట్ మూవీ కె-ర్యాంప్‌పై కూడా ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో తన సినిమా 'ఎస్ఆర్ కల్యాణమండపం'కు డీజే మిక్స్ చేసి ఆ కంటెంట్ ను వైరల్ చేశారు. ఇప్పుడు '%ఖ%-ర్యాంప్' టీజర్, ట్రైలర్ తో డీజే మిక్స్ చేసి యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేస్తున్నారు. ఈ డీజే మిక్స్ "%ఖ%-ర్యాంప్" మీద ఒక వైబ్ క్రియేట్ చేస్తోంది. టీజర్, ట్రైలర్ లో పేలిన డైలాగ్స్ అన్నీ ఈ డీజే మిక్స్ లో యాడ్ చేయడం కొత్త ఫీల్ కలిగిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.



# విజయ్ దేవరకొండ సూపర్ లైనప్.. 'మనం' దర్శకుడితో రౌడీ హీరో క్రేజీ ప్రాజెక్ట్

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల 'కింగ్‌డమ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో విజయ్ తన కెరీర్‌ను మరింత స్పీడ్ పెంచాడు. ప్రస్తుతం అతను తన కొత్త ప్రాజెక్టులతో బిజీగా దూసుకుపోతున్నాడు. ఇప్పటికే శ్యామ్ సింగ రాయ్ దర్శకుడు రాహుల్ సంక్రిత్యన్‌తో కలిసి ఒక సినిమా చేస్తుండగా..ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత రవి కిరణ్ కోల దర్శకత్వంలో మరో ఆసక్తికరమైన చిత్రంలో నటించబోతున్నాడు. ఈ రెండు సినిమాలు ఇప్పటికే టాలీవుడ్ సర్కిల్స్‌లో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే ఇవి కాకుండా మరో సూపర్ క్రేజీ కాంబినేషన్ గురించి లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది 'మనం', 'గ్యాంగ్ లీడర్', '24' వంటి సూపర్ హిట్ మూవీస్‌తో తన మార్క్ చూపిన స్టార్ డైరెక్టర్ విక్రమ్ కే కుమార్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను విజయ్ దేవరకొండతో చేయబోతున్నట్లు సమాచారం. ఈ కాంబో గురించి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి బజ్ నెలకొంది. విక్రమ్ కే కుమార్ స్టోరీటెల్లింగ్ స్టైల్ ఎమోషనల్ డ్రామా, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ మిక్స్ విజయ్ దేవరకొండ ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో కలిస్తే ఏం మ్యాజిక్ జరుగుతుందో అని ఫ్యాన్స్ ఊహిస్తున్నారు. ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయి కావచ్చని అంచనా వేస్తున్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# వైభవ్ సూర్యవంశీ గురించి ఆ మాట అస్సలు నమ్మను

భారత్‌తో పాటు ప్రపంచ క్రికెట్ వర్గాల్లో వైభవ్ సూర్యవంశీ పేరు ఓ సంచలనం. పదమూడేళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో ఏకంగా రూ. 1.10 కోట్లకు అమ్ముడు పోయిన ఈ బిహారీ పిల్లాడు.. పద్నాలుగేళ్ల వయసులోనే క్యాచ్ రిచ్ లీగ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ కు ప్రాతినిధ్యం వహించిన వైభవ్.. కేవలం 35 బంతుల్లోనే శతక్కొట్టి అతిపిన్న వయసులో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత భారత అండర్-19 క్రికెట్ జట్టు తరఫున ఇంగ్లండ్, ఆస్ట్రేలియా గడ్డపై ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ సత్తా చాటాడు.

**బిహార్ జట్టు వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్**

ఇక వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌తో బిజీగా ఉన్నాడు. బిహార్ జట్టు వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్ కొట్టేసిన వైభవ్.. ప్లేట్ గ్రూప్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో విఫలమయ్యాడు.

**టీ20 తరహాలో చెలరేగి.. నిరాశపరిచి**

రంజీలోనూ టీ20 తరహా విధ్వంసకర బ్యాటింగ్‌కు దిగిన వైభవ్.. అరుణాచల్ ప్రదేశ్ బౌలర్ యాబ్ నియా బౌలింగ్‌లో



ఒక సిక్స్, రెండు ఫోర్లు బాది.. ఆ వెంటనే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తద్వారా ఐదు బంతుల్లో 14 పరుగులు చేసి నిష్క్రమించాడు.

**ఆశ్చర్యపోయా**

ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ గురించి ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హెడెన్ గతంలో చేసిన వ్యాఖ్యలు తాజాగా తెరమీదకు వచ్చాయి. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఈ విషయం గురించి మాట్లాడుతూ.. "ఆరోజు నిజంగా నేను ఆశ్చర్యపోయా. జైపూర్‌లో కామెంట్రీ చేస్తున్నా. నాలుగో ఓవర్లో లైవ్‌లోకి వెళ్లా. అయితే, ఆ సమయంలో మాకు ఓ కామెంటేటర్ తక్కువగా ఉన్నారు. తొమ్మిది, పదో ఓవర్.. అప్పుడే వైభవ్ సెంచరీ చేశాడు. తనదైన శైలిలో శతక్కొట్టేశాడు. మొహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ వంటి మేటి బౌలర్లను చితక్కొడుతూ.. ఎక్స్‌ట్రా కవర్, మిడ్ వికెట్ మీదుగా షాట్లు బాదాడు.

**అతడి వయసు పద్నాలుగే అంటే నమ్మను**

ఆ సమయంలో హైడోస్ (మాథ్యూ హెడెన్) అక్కడే ఉన్నాడు. అప్పుడు తను.. 'ఓహ్.. అతడి వయసు పద్నాలుగే అంటే నేను అస్సలు నమ్మను' అంటూ ఎగ్జైట్ అయ్యాడు. ఇందుకు నేను బదులిస్తూ.. 'కమాన్.. కామ్‌డౌన్' అన్నాను" అంటూ విల్లో టాక్ షోలో రవిశాస్త్రి పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నాడు. కాగా ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ సందర్భంగా వైభవ్ ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన విషయం తెలిసిందే.

# విధ్వంసకర వీరుడికే ప్రతిష్టాత్మక అవార్డు.. సహచరుడు పోటీ పడినా..!

టీమిండియా నయా విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ప్రతిష్టాత్మక ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు గెలుచుకున్నాడు. సెప్టెంబర్ నెలకు గానూ అభిషేక్ ఈ అవార్డును కైవసం చేసుకున్నాడు. ఈ అవార్డు కోసం అభిషేక్‌తో పాటు మరో టీమిండియా ఆటగాడు కుల్దీప్ యాదవ్, జింబాబ్వే బ్యాటర్ బ్రియాన్ బెన్నెట్ పోటీ పడ్డారు. ఓటింగ్ అనంతరం అభిషేక్ విజేతగా ఆవిర్భవించాడు. అభిషేక్ ఈ అవార్డు గెలుచుకోవడం ఇది మొదటిసారి. భారత్ తరఫున ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు గెలుచుకున్న 10వ ఆటగాడు అభిషేక్. అభిషేక్‌కు ముందు శుభ్‌మన్ గిల్ (4 సార్లు), బుమ్రా (2), శ్రేయస్ అయ్యర్ (2), పంత్, అశ్విన్, భువనేశ్వర్ కుమార్, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, సిరాజ్ ఈ అవార్డు గెలుచుకున్నారు. అభిషేక్ సెప్టెంబర్ నెలలో విశేషంగా రాణించినందుకు ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు దక్కింది. టీ20 ఆసియా కప్‌లో అతను 7 మ్యాచ్‌ల్లో 200 స్ట్రైక్ రేట్‌తో, 44.85 సగటున 314 పరుగులు చేశాడు. అభిషేక్ ప్రదర్శనల కారణంగా భారత్ ఆసియా కప్‌ను సునాయాసంగా గెలుచుకుంది. అభిషేక్ ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచి, ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ అవార్డు గెలుచుకున్న అభిషేక్.. ఆ ప్రదర్శనల తర్వాత ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

**మహిళల విభాగంలో మంధన**

మహిళల విభాగంలో సెప్టెంబర్ నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు టీమిండియాకే చెందిన స్మృతి మంధనకు దక్కింది. గత నెలలో ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో (58, 117, 125) విశేషంగా రాణించినందుకు ఆమె ఈ అవార్డును కైవసం? చేసుకుంది. ఈ అవార్డు కోసం మంధనతో పాకిస్తాన్‌కు



చెందిన సిద్రా అమీన్, సౌతాఫ్రికాకు చెందిన తజ్మిన్ బ్రిట్స్ పోటీ పడ్డారు. తిరుగులేని ప్రదర్శన కారణంగా మంధననే ఈ అవార్డు వరించింది.

## స్పోర్ట్స్

# ఆస్ట్రేలియాతో తొలి వన్డే.. అరుదైన ఘనత అందుకోనున్న రోహిత్ శర్మ



ఇంటర్నెట్ డెస్క్: ఆస్ట్రేలియాతో వైట్ బాల్ సిరీస్‌లో తలపడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. కంగారులతో అక్టోబర్ 19 నుంచి మూడు వన్డే సిరీస్‌లు, ఇదేనెల 29 నుంచి ఐదు టీ20లు ఆడనుంది. ఇప్పటికే వన్డే జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. పెర్త్‌లో తొలి వన్డే జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అరుదైన ఘనత అందుకోనున్నాడు. హిట్‌మ్యాన్‌కు అంతర్జాతీయ కెరీర్‌లో ఇది 500వ మ్యాచ్. ఇప్పటివరకు భారత్ తరఫున నలుగురు మాత్రమే ఈ ఫీట్ సాధించారు. సచిన్ తెండూల్కర్ (664), విరాట్ కోహ్లి (550, ఎంఎస్ ధోనీ (535), రాహుల్ ద్రవిడ్ (504) ఐదు వందలకు పైగా మ్యాచ్‌లు ఆడారు. తాజాగా ఈ జాబితాలో రోహిత్ చేరబోతున్నాడు. ఇప్పటివరకు ఇతను 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20లు ఆడాడు.

వన్డేలకు రిటైర్మెంట్ అంటూ రూమర్స్.. విరాట్ కోహ్లి పోస్టు వైరల్

ఆస్ట్రేలియా, భారత్ వన్డే సిరీస్ షెడ్యూల్..

తొలి వన్డే.. అక్టోబర్ 19 (పెర్త్)

రెండో వన్డే.. అక్టోబర్ 23 (అడిలైడ్)

మూడో వన్డే.. అక్టోబర్ 25 (సిడ్నీ)

వన్డే మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతాయి.

ఆసీస్‌తో వన్డేలకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.